కేటీఆర్‌ను కలిసిన బీఆర్ఎస్ నాయకులు



కేటీఆర్‌ను కలిసిన బీఆర్ఎస్ బెజ్జంకి మండల నాయకులు

బెజ్జంకి, జనవరి 3: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్, మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావును బెజ్జంకి మండల నాయకులు హైదరాబాద్‌లో కలిసి పుష్పలగుచ్ఛం ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు పాకాల మహిపాల్‌రెడ్డి, నాయకులు లింగాల లక్ష్మణ్, దీటి రాజు, బొమ్మకంటి రామలింగారెడ్డి, నరేశ్‌గౌడ్, రాములు, తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

కేటీఆర్‌ను కలిసిన పరశురామ్

హుస్నాబాద్, జనవరి 3: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను బీఆర్ఎస్‌వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూరంపల్లి పరశురామ్ హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో శుక్రవారం కలిశారు. రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్‌తో కలిసి కేటీఆర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపినట్లు పరశురామ్ ఈ సందర్భంగా తెలిపారు.



కేటీఆర్‌తో గెల్లు శ్రీనివాస్, పరశురామ్

హరీశ్‌రావుకు శుభాక్షాంక్షల వెల్లువ

రాయపోల్,జనవరి 3 : మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావుకు శుభాకాంక్షలు వెల్లువత్తాయి. దౌల్తాబాద్ మాజీ జడ్పీటీసీ రణం జ్యోతీశ్రీనివాస్‌గౌడ్ శుక్రవారం నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని హరీశ్‌రావును కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాక్షాంక్షలు తెలిపారు.

హరీశ్‌రావుకు శుభాకాంక్షాలు తెలుపుతున్న మాజీ జడ్పీటీసీ రణంజ్యోతి

సమయపాలన పట్టదా?

కొమురవెల్లి, జనవరి 3 : కొమురవెల్లి తహసీల్ కార్యాలయంలో అధికారులు, సిబ్బంది సమయపాలన పాటించడం లేదు. ఉదయం 10:30 గంటలకు విధులకు హాజరు కావాల్సిన ఉద్యోగులు గంటల తరబడి ఆలస్యంగా వస్తున్నా పట్టించుకునే వారు కరువయ్యారు. శుక్రవారం మధ్యాహ్నం 12 గంటలు కావస్తున్నా అధికారులు విధులకు హాజరు కాలేదు. తరచూ తహసీల్ కార్యాలయంలో అధికారులు ఆలస్యంగా వస్తున్నారని, మాకు ఎదురు చూపులు తప్పడం లేదని, అడిగితే కలెక్టరేట్‌లో మీటింగ్ ఉందని చెబుతున్నారని తహసీల్ కార్యాలయానికి వచ్చే ప్రజలు వాపోతున్నారు. అధికారులు మీటింగ్‌కు వెళ్తే సిబ్బంది కూడా కార్యాలయాన్ని తెరవక పోవడం, సిబ్బంది సైతం 11:30 గంటలకు బస్సులు దిగుతున్నారు. సమస్యలు పరిష్కారం కాక కార్యాలయం చుట్టూ ప్రజలు నెలల తరబడి తిరుగుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి సమయపాలన పాటించని అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

మధ్యాహ్నం 12 గంటలు కావస్తున్నా తెరుచుకొని కొమురవెల్లి తహసీల్ కార్యాలయం

అసౌకర్యం లేకుండా నీటి సరఫరా చేయాలి

సిద్దిపేట,జనవరి3: పట్టణ ప్రజలకు ఎలాంటి అసౌకర్యం లేకుండా నీటి సరఫరా చేయాలని మున్సిపల్ కమిషనర్ అశ్రిత్ కుమార్ అన్నారు. శుక్రవారం సిద్దిపేటలో లో– లెవెల్ వాటర్ ట్యాంక్ నీటి సరఫరా లైన్‌మెన్ల హాజరును పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో నీటి నల్లాలకు మోటార్లు బిగించకుండా చూడాలని నీటి సరఫరా లైన్‌మెన్లను ఆదేశించారు. అనంతరం పట్టణంలోని పారిశుధ్య పనులను పరిశీలించారు. పట్టణ ప్రజలతో మాట్లాడుతూ రోజూ ఉదయం ఇంటి వద్దకు చెత్త సేకరణ వాహనం వస్తుందా అని అడిగి తెలుసుకున్నారు.

రోడ్లను ఆక్రమించరాదు

రోడ్లను ఆక్రమించి వ్యాపారాలు చేయవద్దని మున్సిపల్ కమిషనర్ అశ్రిత్‌కుమార్ అన్నారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో చిరు వ్యాపారులు, తోపుడు బండ్లు, వీధి వ్యాపారులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కూరగాయలు, పండ్లు విక్రయించే వ్యాపారులు వీధి రోడ్డుపైకి రావడం వల్ల యాక్సిడెంట్లు జరిగే అవకాశం ఉందని, ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. ముస్తాబాద్ చౌరస్తా వద్ద తాగు నీటి సదుపాయం కలిస్తామన్నారు.సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్లు వాడవద్దన్నారు. సమావేశంలో ప్రేరణ, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు సాయికృష్ణ, రమ్య, జ్యోతి,ట్రాఫిక్ ఎస్సై పాల్గొన్నారు

మురుగు కాల్వలో నీట్లను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ అశ్రిత్ కుమార్

విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో ప్రిపేర్ కావాలి

గజ్వేల్, జనవరి 3: పరీక్షల సమయంలో విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో ప్రిపేర్ కావాలని హార్ట్‌ఫుల్ నెస్ ప్రోగ్రాం స్పీకర్ వడ్డేపల్లి నగేశ్ అన్నారు. శుక్రవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు అవగాహన కల్పించిన సందర్భంగా ఆయన మాట్లాడారు.ధ్యానంతో చదువుకు ఏకాగ్రత కుదురుతుందని, మానసిక సమస్యలు దూరమవుతాయన్నారు. విద్యార్థులు రోజూ ధ్యానం చేసే విధంగా అలవాటు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌గౌడ్, అధ్యాపకులు పాల్గొన్నారు.

11నుంచి 15 వరకు క్రికెట్ టోర్నమెంట్

మిరుదొడ్డి, జనవరి 3 : గ్రామీణ ప్రాంతాల్లోని యువకులు, విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించడానికి క్రీడలు దోహదం చేస్తాయని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మొగుళ్ల ఐలయ్య అన్నారు. శుక్రవారం మిరుదొడ్డి టౌన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సంక్రాంతి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని నెల 11వ తేదీ నుంచి 15వ తేదీవ వరకు క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గెలుపొందిన క్రీడాకారులకు మొదటి బహుమతి రూ.11,111, ద్వితీయ బహుమతి రూ.5,500 నగదుతో పాటు సీల్డ్‌లు అందిస్తామన్నారు. రూ.555 ఎంట్రీ ఫీజు చెల్లించి జట్ల వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాల కోసం సెల్: 8686718387, 99485 25027, 6281018242 నెంబర్లలో సంప్రదించాలని కోరారు. సమావేశంలో అర్గనైజన్ సమాఖ్య సభ్యులు టెలికం బోర్డు సభ్యుడు మల్లేశం, పసుల కాడి రమేశ్, హరికృష్ణ, అందె, ప్రదీప్ పాల్గొన్నారు.

కార్మికుల సంక్షేమాన్ని విస్మరించిన ప్రభుత్వం

సిద్దిపేట టౌన్,జనవరి3 : భవన నిర్మాణ కార్మికుల సంక్షేమాన్ని ప్రభుత్వం విస్మరించిందని భవననిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చంద్రం, జిల్లా అధ్యక్షుడు దూబల శ్రీశై లం,సుతారి పెద్ద సంఘం అధ్యక్షుడు తోట్ల నర్సింహులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సిద్దిపేట పట్టణంలోని సుతారి పెద్ద సంఘంలో14 రంగాల భవన నిర్మాణ కార్మిక సంఘాల కార్యవర్గ సమావేశం వాడీవేడిగా జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఇతర రాష్ట్రాల వలస కార్మికులతో తాము ఉపాధి కోల్పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు రంగయ్య,లక్ష్మీనారాయణ,ఎల్లయ్య, కిషన్,శ్రీను,శంకర్,రాములు,కనకయ్య, షాహిద్, పాషా,మల్లేశం ,నజీర్, భవాని, యాదగిరి,రమేశ్, సంజీవ్, స్వామి, చంద్రం, భిక్షపతి పాల్గొన్నారు.

బీసీ డిక్లరేషన్ అమలు చేయాలి

గజ్వేల్, జనవరి 3: ప్రభుత్వం వెంటనే బీసీ డిక్లరేషన్‌ను అమలు చేయాలని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొట్టాల యాదగిరి అన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లో ఎమ్మెల్సీ కవిత నిర్వహించతలపెట్టిన బీసీ సదస్సుకు గజ్వేల్ నుంచి భారీ ఎత్తున బయలుదేరి వెళ్తున్న సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు బాల్‌రాజు, సురేశ్, భాస్కర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

గజ్వేల్ నుంచి ర్యాలీగా వెళ్తున్న బీసీ సంఘాల నాయకులు

సమస్యలు పరిష్కారం

చేర్యాల: గుర్జకుంటలో పెన్షన్లు పంపిణీ చేస్తున్న పోస్టల్ సిబ్బంది

రాయపోల్,జనవరి 3 : మండల కేంద్రంలో ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ సమస్యను ఆశాఖ అధికారులు పరిష్కరించారు. విద్యుత్ స్తంభం నుంచి సపోర్టు వైరును చెట్టుకు కట్టివేయగా అది ప్రమాదంలో ఉందని 'నమస్తే తెలంగాణ దినపత్రిక'లో వచ్చిన కథనానికి విద్యుత్ అధికారులు స్పందించారు. గురువారం రాత్రి వరకు విద్యుత్ సిబ్బంది పనులు చేపట్టి విద్యుత్ స్తంభం నుంచి సపోర్టు వైర్‌ను తొలిగించి సరి చేశారు. ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించడంతో అక్కడి రైతులు సంతోషం వ్యక్తం చేశారు.

వృద్ధులకు పెన్షన్లు పంపిణీ

చేర్యాల, జనవరి 3 : మండలంలోని గుర్జకుంటలో పెన్షన్ కోసం వృద్ధులు పడుతున్న బాధలను నమస్తే తెలంగాణ దినపత్రికలో ప్రచురితం కావడంతో అధికారులు స్పందించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో మహబూబ్‌అలీ పోస్టల్‌శాఖ అధికారులతో మాట్లాడి శుక్రవారం గ్రామంలో వృద్ధులకు పెన్షన్లు అందించేందుకు చర్యలు తీసుకున్నారు.వృద్ధులు, దివ్యాంగులు నమస్తే తెలంగాణకు కృతజ్ఞతలు తెలిపారు.

రాయపోల్‌లో ప్రమాదకరంగా ఉన్న సపోర్టు వైరు చెట్టు నుంచి తీసి సరిచేసిన విద్యుత్ అధికారులు

ఫుడ్ ఫెస్టివల్‌కు స్పందన

రాయపోల్, జనవరి 3 : ఆరోగ్యమే మహా భాగ్యమనే విషయాన్ని తెలియజేయడానికి 300కుపైగా వంటకాలను పిల్లలచే వారి తల్లి దండ్రుల సహాయంతో తయారు చేయించి పౌష్టికాహార పండుగ ప్రదర్శన నిర్వహించి రాయపోల్ మండలంలోని కొత్తపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ఆదర్శంగా నిలిచారు. శుక్రవారం నిర్వహించిన కార్యక్రమానికి నాలుగు సంవత్సరాలుగా పాఠశాలకు (ఆస్ట్రేలియా) ఎన్ఆర్ఐ దంపతులు వుడెం విజయలక్ష్మి, మైపాల్‌రెడ్డి, జంగం సారిక .ప్రవీణ్ గౌడ్ (సింగపూర్) 1000 నోట్‌బుక్స్,పలకలు,ఎక్సాన్ ప్యాడ్లు,రెండు గ్రీన్ బోర్డ్స్, సీపీయూ,డిజిటల్ వాచ్, ఇద్దరి అనాథ పిల్లలైన కస్తూరి చరణ్ (3) రత్నిక(1)కు రూ. పదివేల ఆర్థికసాయం అందజేశారు. సిద్దిపేట జిల్లా సెక్టోరియాల్ అధికారి రామస్వామి, ఎంఈవో సత్యనారాయణ రెడ్డి, కాంపెక్స్ ప్రధానోధ్యాయుడు అంజిరెడ్డి,పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాగరాజు, అమ్మ అదర్శ పాఠశాల కమిటీ చైర్‌పర్సన్ రాధ, పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు ఇద్రసేనా రెడ్డి,ప్రధానోపాధ్యాయులు సుధాకర్,రాజగోపాల్‌రెడ్డి,నిర్మలామేరీ,టీచర్లు వంశి కృష్ణ, మల్లికార్జున్, ప్రవంతి, మంజుల, శృతి, పంచాయతీ కార్యదర్శి పరమేశ్వర్ పాల్గొన్నారు.

రోడ్డు భద్రత అందరి బాధ్యత: ఏసీపీ

సిద్దిపేట టౌన్. జనవరి 3 : రోడ్డు భద్రత అందరి బాధ్యత అని సిద్దిపేట ఏసీపీ మధు అన్నారు.జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని సిద్దిపేట పాత బస్టాండ్ వద్ద హెల్మెట్ ర్యాలీని శుక్రవారం ఆయన జెండా ఊపి ప్రారంభించారు. సీఐలు వాసుదేవరావు, ఉపేందర్, ప్రవీణ్‌కుమార్, ఎస్సై గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

పూలదండలు వేసి వినూత్న ప్రచారం

గజ్వేల్, జనవరి 3: జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా శుక్రవారం గజ్వేల్‌లో ట్రాఫిక్ సీఐ మురళి ఆధ్వర్యంలో పోలీసులు వినూత్న ప్రచారం నిర్వహించారు. హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనదారులను ఆపి వారి మెడలో పూలదండలు వేసి హెల్మెట్ ధరించాలని కోరారు. అంతకు ముందు పట్టణంలో బైక్‌ర్యాలీ నిర్వహించారు. ఏఎస్సైలు జిల్లా జగదీశ్వర్, వెంకట్‌రాంరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు నిబంధనలు పాటించాలి

వాహనదారులు తప్పకుండా నిబంధనలు పాటించాలని ఎంవీఐ క్రిస్టోఫర్ అన్నారు. గజ్వేల్ ఎంవీఐ యూనిట్ కార్యాలయం ఆవరణలో రోడ్డు మాసోత్సవాల సందర్భంగా వాహనదారులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

మద్యం సీసాలో పాయిజన్ కలిపి హత్యకు కుట్ర

జగదేవపూర్ , జనవరి3: మద్యం సీసాలో పురుగుల మందు కలిపి హత్య చేసేందుకు కుట్ర చేయడంతో ముగ్గురు వ్యక్తులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఈ ఘటన మండలంలోని తిమ్మాపూర్‌లో చోటు చేసుకుంది. సీఐ మహేందర్‌రెడ్డి,ఎస్సై చంద్రమోహన్ తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన గరిదాసుగోపి, తండ్రి బాలమల్లయ్య, రాచ మల్లస్వామి, తండ్రి మల్లయ్య, కొంతం అయిలయ్య తండ్రి నర్సయ్య ఓ వ్యవసాయ భూమి పంచాయితీతో పాటు, గోపి పొలం ఎండిన విషయంలో నీరుగంటి నర్సింహులును చంపాలనే సరైన సమయం కోసం వేచి చూసినట్లు తెలిపారు. నీరుగంటి నర్సింహులుకు మద్యం అలవాటు ఉంది. నేరం తమపై రాకుండా అతడి బావి దగ్గర మద్యం సీసాలో పురుగుల మందు కలిపితే తాగి చనిపోతాడని గ్రహించి మందు బాటిల్‌లో గడ్డి మందు కలిపి సీసాను అక్కడ గుడిసెలో ఉంచడంతోపాటు పేక ముక్కలు వదిలేసి వెళ్లారు. ఈ విషయం తెలియని నీరుగంటి నర్సింహులుకు బావి దగ్గరి గుడిసెలో మద్యం సీసా కనిపించింది. ఎవరో మందు తాగి బాటిల్ వదిలేశారని అనుకొని తనొక్కడే కాకుండా అక్కడే బావి దగ్గర ఉన్న తన చిన్న మామ మొండి కనకయ్య, నీరుగంటి ఐలయ్య, నీరుగంటి విజ్ఞేశ్‌లను పిలిచి నలుగురు కలిసి మద్యం తాగారు. మద్యం తాగిన తర్వాత వారు తీవ్ర అనారోగ్యం పాలయ్యారు. చికిత్స నిమిత్తం కుటుంబ సభ్యులు గజ్వేల్ ప్రైవేట్ దవాఖానకు తరలించగా మద్యంలో పురుగుల మందు కలిపినట్లు వైద్యులు తెలిపారు. మొండి కనకయ్య కొడుకు ప్రవీణ్ స్థానిక పీఎస్‌లో ఫిర్యాదు చేయగా విచారణ చేపట్టిన పోలీసులు అనుమానం ఉన్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారించారు. నీరుడు నర్సింహులును చంపాలనే ఉద్దేశంతో హత్యకు ప్లాన్ చేసినట్లు నిందితులు ఒప్పుకున్నారు.నిందితులను అరెస్టు చేసి వారి నుంచి ఆటో, బైక్, సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు సీఐ మహేందర్‌రెడ్డి తెలిపారు. వేగంగా కేసును ఛేదించిన ఎస్సై చంద్రమోహన్,పోలీసు సిబ్బందిని సీఐ అభినందించారు.

మద్యం విక్రయించొద్దు..తాగొద్దు

తిమ్మాపూర్‌లో తీర్మానం

జగదేవపూర్, జనవరి3: గ్రామంలో బెల్టు షాపుల ద్వారా ఎవరూ మద్యం విక్రయించవద్దని, ప్రజలు ఎవరూ మద్యం తాగొద్దని మండలంలోని తీమ్మాపూర్‌లో గ్రామస్తులు ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈసందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో గ్రామస్తులు మద్యం, దాని అనర్థాలపై చర్చించారు. గ్రామంలో మద్యం విక్రయించవద్దు, తాగొద్దని తీర్మానం చేశారు. గ్రామస్తుల అంగీకారానికి విరుద్ధంగా ఎవరైనా మద్యం అమ్మితే రూ.5లక్షల జరిమానా కట్టిస్తామని పేర్కొన్నారు. ఎవరైనా మద్యం కొనుగోలు చేస్తే రూ.పది వేల జరిమాన విధిస్తామన్నారు. సంబంధిత తీర్మాన పత్రాన్ని ఎస్సై చంద్రమోహన్‌కు అందించి తమకు పూర్తి సహకారాన్ని అందించాలని విజ్ఞప్తి చేశారు. గ్రామ పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

అందరూ ప్రాథమిక హక్కులు తెలుసుకోవాలి

సిద్దిపేట టౌన్,జనవరి3 : అందరూ ప్రాథమిక హక్కులు తెలుసుకోవాలని జడ్జి సాతిరెడ్డి సూచించారు.న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో సిద్దిపేట మహాత్మాజ్యోతి బాపూలే రెసిడెన్షియల్‌లో లీగల్ సర్వీస్ ఫర్ చిల్డ్రన్స్ 2024 స్కీమ్‌పైన న్యాయ విజ్ఞాన సదస్సు శుక్రవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..రాజ్యాంగంలో ఆర్టికల్ 21 ద్వారా అందరు సమానంగా జీవించే హక్కు ఉందన్నారు. విద్యార్థులు హక్కులతో పాటు బాధ్యతలను మరవద్దన్నారు.న్యాయపరమైన సలహాలు, సూచనల కోసం టోల్ ఫ్రీ15100 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీలత,బాలల సంరక్షణ అధికారి రాము,సీఐ ఉపేందర్ పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థి ఇంగ్లిష్ మీద పట్టు సాధించాలి

మర్కుక్,జనవరి 3: ప్రతి విద్యార్థి ఇంగ్లిష్ మీద పట్టు సాధించాలని ఎంఈవో వెంకట్‌రాములు అన్నారు. శుక్రవారం ఇంగ్లిష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్స్ సిద్దిపేట జిల్లా ఆధ్వర్యంలో మండలంలోని వివిధ ఉన్నత పాఠశాలలకు చెందిన 9,10వ తరగతి విద్యార్థులకు ఆంగ్లంలో ఉపన్యాస, వ్యాకరణాలకు సంబంధించి రెండు రకాలుగా ఆర్.శ్రీనివాస్‌రావు ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందజేత

మద్దూరు(ధూళిమిట్ట), జనవరి 3: ధూళిమిట్ట మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఇంగ్లిష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్(ఇఎల్‌టీఏ) ఆధ్వర్యంలో శుక్రవారం మండల స్థాయి ఇంగ్లిష్ ఒలంపియాడ్ టెస్ట్ నిర్వహించారు. పోటీలో విజేతలైన విద్యార్థులకు ఎంఈవో మీనాంజనేయులు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి హెచ్ఎం నాగరాజు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రోగులకు మెరుగైన వైద్యం అందించాలి

మద్దూరు(ధూళిమిట్ట), జనవరి 3:ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో రోగులకు మెరుగైన వైద్యం అందించేందుకు వైద్య సిబ్బంది కృషి చేయాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ నారాయణరావు సూచించారు. శుక్రవారం మద్దూరు, లద్నూర్ పీహెచ్‌సీలను ఆయన సందర్శించి, వైద్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పీహెచ్‌సీల్లో వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించకూడదని, సమయపాలన పాటించాలన్నారు.వైద్యాధికారులు డాక్టర్ రజిత, డాక్టర్ సుధీర్‌రాజు, వైద్యులు డాక్టర్ అర్జున్ రాజ్, మహేందర్, డివిజనల్ సీహెచ్‌వో ప్రకాశ్, సీహెచ్‌వో సూర్య ప్రకాశ్, సీనియర్ అసిస్టెంట్ సుధ య్య, నర్సింగ్ ఆఫీసర్ మాధవి, ఫార్మసిస్టు, సందీప్, ల్యాబ్ టెక్నిషియన్ ప్రశాంత్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో నారాయణరావు

సిద్దిపేట కలెక్టరేట్‌లో సావిత్రిబాయిపూలే చిత్రపటానికి పూలు వేస్తున్న కలెక్టర్ మనుచౌదరి

అక్కన్నపేట: మండలంలోని అంతకపేట పాఠశాలలో

హుస్నాబాద్‌టౌన్: సావిత్రిబాయిపూలే విగ్రహానికి పూలమాలవేస్తున్న మున్సిపల్‌చైర్‌పర్సన్ రజితావెంకన్న

సావిత్రిబాయిపూలే జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి

హుస్నాబాద్‌రూరల్, జనవరి 3: సావిత్రిబాయిపూలే జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని బీసీ సంక్షేమ, రవాణా శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శుక్రవారం మండలంలోని పోతారం(ఎస్) లోని జడ్పీహెచ్ఎస్‌లో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయాల చైర్మన్ కేడం లింగమూర్తి, మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, ఆర్డీవో రామ్మూర్తి, ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హుస్నాబాద్‌రూరల్: పోతారం(ఎస్)లో సావిత్రిబాచిపూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్ తదితరులు

చేర్యాల: సావిత్రిబాయిపూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మాలమహానాడు నాయకులు

గజ్వేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో

వీరవనిత సావిత్రిబాయిపూలే

వీరవనిత సావిత్రిబాయిపూలే అని పలువురు కొనియాడారు. శుక్రవారం జిల్లా వ్యాప్తంగా సావిత్రిబాయిపూలే జయంతిని ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు జరుపుకొన్నారు. సావిత్రిబాయిపూలే విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే జీవిత చరిత్ర భారతదేశానికే ఆదర్శమన్నారు.

– సిద్దిపేట జిల్లా నెట్‌వర్క్ నమస్తే తెలంగాణ, జనవరి3

హుస్నాబాద్ మున్సిఫ్‌కోర్టులో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ..

మద్దూరు(ధూళిమిట్ట): మద్దూరు జూనియర్ కళాశాలలో..

మద్దూరు(ధూళిమిట్ట): రేబర్తి హైస్కూల్‌లో..



మర్కుక్: వర్ధరాజ్‌పూర్ పాఠశాలలో...

కొండపాక(కుకునూరుపల్లి): చిన్నకిష్టపూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో...

రాయపోల్‌లో సావిత్రిబాయిపూలే చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న దళిత సంఘాల నాయకులు



మిరుదొడ్డి: భూంపల్లి ప్రాథమిక పాఠశాలలో ...

చిన్నకోడూరులో ...

సిద్దిపేటలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దళిత, ప్రజాసంఘాల నాయకులు

నేడు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి పర్యటన

చేర్యాల, జనవరి 3 : మద్దూరు, ధూళిమిట్ట, చేర్యాలలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి శనివారం పర్యటించనున్నారు. ఉదయం 10గంటలకు మద్దూరు తహసీల్ కార్యాలయంలో లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేయనున్నారు.అనంతరం ధూళిమిట్ట మండల కేంద్రంలో 11గంటలకు జరిగే కార్యక్రమంలో సీఎంఆర్ఎఫ్, కల్యాణలక్ష్మి చెక్కులు అందించనున్నారు.పట్టణంలోని రేణుకా గార్డెన్స్‌లో 11:30గంటలకు జరిగే కార్యక్రమంలో చేర్యాల టౌన్, చేర్యాల, కొమురవెల్లి మండలాలకు చెందిన బెనిఫిషర్స్‌కు కల్యాణలక్ష్మి, షాదీముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందించనున్నారు.ఆయా మండలాల్లో జరిగే కార్యక్రమాలకు లబ్ధిదారులతో పాటు బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది సకాలంలో హాజరుకావాలని కోరారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

బాధిత కుటుంబానికి సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేస్తున్న ఏర్పుల మహేశ్

చేర్యాల, జనవరి 3 : మండలంలోని వేచరేణి గ్రామానికి చెందిన కావ్యకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన రూ.18వేల చెక్కును బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఏర్పుల మహేశ్ శుక్రవారం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు అండగా ఉండి ఆర్థికసాయం వచ్చేలా సహాయసహకారాలు అందజేసిన మాజీమంత్రి తన్నీరు హరీశ్‌రావు, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు స్వాముల పల్లి కనచారి, గొల్లపల్లి ఆంజనేయులు, పొతుగంటి కొంరెల్లి, దొడ్ల భిక్షపతి, పొతుగంటి భిక్షపతి పాల్గొన్నారు.

రేషన్ బియ్యం స్వాధీనం

చేర్యాల, జనవరి 3 : పట్టణంలోని ఒకరి ఇంటి పక్కన పడకంటి ఉమాపతి, రేషన్ డీలర్ దేవయ్య కలిసి ఐదు క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని దాచిపెట్టినట్లు సమాచారం రావడంతో సిద్దిపేట టాస్క్‌ఫోర్స్ పోలీసులు, చేర్యాల పోలీసులు సంయుక్తంగా తనిఖీలు చేపట్టి ప్రభుత్వ రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు.ఈ సందర్భంగా టాస్క్‌ఫోర్స్, పోలీస్ అధికారులు మాట్లాడుతూ రేషన్ బియ్యం నిల్వ చేసినట్లు త